# క్రీడలతో మానసికోల్లాసం

జాపాలలో క్రీడాకారులకు ట్రోఫీలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంచాల ఫిబ్రవరి 2 : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని మాజీ సర్పంచ్ రాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జాపాలలో జేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి బీఆర్ఎస్ మండల నాయకుడు, జాపాల మాజీ ఉపసర్పంచ్ బకున మల్లప్ప తండ్రి జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్‌తో కలిసి ఆదివారం ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాట యాదయ్య, వట్టి జంగయ్య, నోముల నర్సింహ, పుడుతల నాగరాజు, ఐలయ్య పాల్గొన్నారు.

# తాళ్లపల్లిగూడలో ఉచిత కంటి వైద్య శిబిరం

కంటి అద్దాలను అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

మంచాల, ఫిబ్రవరి 2: మండల పరిధిలోని తాళ్లపల్లిగూడలో ఆదివారం వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో వంద మందికి కంటి అద్దాలు అందజేశామని ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కంటి ఆపరేషన్లు అవసరమైన 15 మందికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయిస్తామన్నారు. కార్యక్రమంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి భిక్షపతి, అశ్వల బాల్‌రాజ్, ముత్యాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలి

శ్రీ చైతన్య కళాశాల నుంచి వస్తున్న మురుగును పరిశీలిస్తున్న బీఎస్పీ నాయకులు

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 2 : కొహెడ చెరువులోకి మురుగునీటిని వదులుతున్న శ్రీ చైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పట్నం రమేశ్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కొహెడ సెక్టార్ బీఎస్పీ అధ్యక్షుడు అంగద్ కుమార్ ఆధ్వర్యంలో చెరువులోకి వదులుతున్న మురుగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెరువులోకి మురుగు నీటిని వదులుతుండడంతో పూర్తిగా కలుషితం అవుతుందని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లో రాణించి.. అద్భుతాలు సృష్టించాలి

- షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- ఆగిర్యాలలో ముగిసిన క్రికెట్ టోర్నీ
- విజేతలకు బహుమతులు అందజేత

విజేతలతో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు, ఫిబ్రవరి 2: యువత ఆటల్లో రాణించి అద్భుతాలు సృష్టించాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో చక్కని ప్రతిభ దాగి ఉంటుందని, పట్టుదల, అంకితభావంతో క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలను స్నేహపూరితమైన వాతావరణంలో జరుపుకోవాలని, గెలుపునకు పొంగిపోకుండా, ఓటమికి కుంగిపోకుండా కష్టపడి సాధన చేసి విజయం సాధించేందుకు ముందుకు సాగాలన్నారు. క్రీడల్లో రాష్ట్ర, దేశ స్థాయిలో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విజేతలకు రూ.30వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నటరాజ్, మన్నె నారాయణ, రామకృష్ణ, శేఖర్, కలాం, ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి

కడ్తాల్: వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కడ్తాల్, ఫిబ్రవరి 2 : సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి, రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అబ్బు రమేశ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 7న హైదరాబాద్‌లో 'వేల గొంతులు – లక్ష డప్పులు' మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా ప్రదర్శనకు మాదిగ సోదరులు భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్‌పూలే, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహా రెడ్డి, ఎమ్మార్పీఎస్ గ్రామ, అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నరేశ్, బీజేపీ మండలాధ్యక్షుడు మహేశ్, నాయకులు లక్ష్మయ్య, లాయక్‌అలీ, పాండునాయక్, అశోక్, కృష్ణ, కుమార్, జగన్, మహేశ్, వెంకటేశ్, శ్రీను, సురేశ్ తదితరులు ఉన్నారు.

**7న మహా ప్రదర్శన**

**అబ్దుల్లాపూర్‌మెట్ :** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈ నెల 7న నగరంలో నిర్వహించే 'వేల గొంతులు – లక్ష డప్పులు' మహాప్రదర్శనను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా మాదిగ జేఏసీ గౌరవ అధ్యక్షుడు బోసు పల్లి ప్రతాప్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం కలిసికట్టుగా హైదరాబాద్‌కు తరలి వెళ్దాదామన్నారు.

**కాకునూరులో..**

**కేశంపేట :** హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించతలపెట్టిన 'వేల గొంతులు – లక్ష డప్పులు' మాదిగల మహాప్రదర్శన వాల్‌పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర శ్రీను ఆధ్వర్యంలో విడుదల చేశారు. అంతకు ముందు మండల పరిధిలోని కాకునూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీశైలం, రాములు, నర్సింహ, ఆంజనేయులు, హరికుమార్, శివశంకర్, రమేశ్, మహాలింగం, కృష్ణయ్య, జంగయ్య, జంగయ్య, లింగం, చెన్నయ్య, చెన్న య్య, దశరథం, లింగం, సురేశ్, భీమయ్య, మురళీమోహన్ పాల్గొన్నారు.

కేశంపేట: కాకునూరులో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

# శివపార్వతుల ఆలయానికి భారీ విరాళం

తొమ్మిదిరేకుల గ్రామస్తులతో ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి

కేశంపేట, ఫిబ్రవరి 2: మండల పరిధిలోని తొమ్మిదిరేకులలో ఉన్న శివపార్వతుల ఆలయానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని శివపార్వతుల కల్యాణ మండప నిర్మాణానికి ఎమ్మెల్సీ ఆదివారం భూమిపూజ చేసి రూ.1,11,000 విరాళాన్ని అందజేసి మాట్లాడారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సావిత్రీబాల్‌రాజ్ గౌడ్, యాదయ్య, రాంరెడ్డి, శేఖర్‌పంతులు, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌గౌడ్, తిరుపతిరెడ్డి, వెంకటేశ్, కృష్ణ, భాస్కర్, రాజశేఖర్, నర్సింహులు, మల్లేశ్, ఆంజనేయులు, కిశోర్, రాములు, పురుషోత్తం, కృష్ణారెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింహులు, అనిల్, సత్తయ్యగౌడ్, మల్లేశ్, కుమార్, శేఖర్, మురళీ, దరశథం, శ్రీను, యాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, మల్లేశ్, రాములు, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 2 : చేవెళ్ల మున్సిపల్ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. చేవెళ్ల నూతన పురపాలక సంఘం ఏర్పాటు సందర్భంగా ఆదివారం మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, బీ మా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్లయ్య, నరేశ్, దస్తగిరి, జనార్దన్, నర్సింహ, కిష్టయ్య, బుచ్చయ్య, యేసమ్మ, వెంకటయ్య, మల్లయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ ఇంటికి లక్ష్మీదేవితో సమానం

తిర్మలాపూర్‌లో ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీరాంరెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 2 : ఆడబిడ్డ ఇంటికి లక్ష్మీదేవితో సమానమని.. ఆడబిడ్డకు జన్మనిచ్చిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తానని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిర్మలాపూర్‌లో అదే గ్రామానికి చెందిన కడుమూరు మహేందర్ ప్రశాంతి దంపతులకు ఆడ శిశువు జన్మించడంతో రూ.5,211 నగదు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్తయ్య, దేవేందర్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేశ్, మహేందర్, రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామూహిక అక్షరాభ్యాసం

షాద్‌నగర్‌టౌన్/కేశంపేట, ఫిబ్రవరి 2 : వసంత పంచమిని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం 9.45నిమిషాలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నామని పాఠశాల హెచ్ఎం వీరేశ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలోని శ్రీ సరస్వతీ దేవికి అభిషేకం, హోమం తదితర పూజలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440256300 సెల్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## విద్యారంగానికి నిధుల కేటాయింపులో మొండిచేయి

చేవెళ్లటౌన్, ఫిబవరి 2 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో కంటే విద్యారంగానికి బడ్జెట్‌లో నామమాత్రంగా 0.2శాతం మాత్రమే పెరిగిందన్నారు. ఈ నిధులు విద్యారంగ అభివృద్ధికి ఏ మాత్రం సరిపోవన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేలా బడ్జెట్ ఉందన్నారు. విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

## డీజే సౌండ్‌తో 60 కోళ్లు మృతి

### రిసార్టు యజమానిపై కేసు నమోదు

మొయినాబాద్, ఫిబ్రవరి 2 : డీజే సౌండ్ అధికంగా పెట్టడంతో కోళ్లు మృతి చెందిన ఘటనపై ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండల ప రిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన గడ్డం వెంకట్‌రెడ్డికి నజీబ్‌నగర్ రెవెన్యూ పరిధిలో కోళ్ల ఫామ్స్ ఉన్నాయి. దానికి ఆనుకుని అంతర్య రిసార్టు ఉంది. రిసార్టులో డీజే సౌండ్ అధికంగా పెట్టడంతో ఆ శబ్దాన్ని తట్టుకోలేక శనివారం 60 కోళ్లు మృతి చెందాయి. ఈ ఘటనపై కోళ్ల ఫామ్ యజమాని ఫిర్యాదు మేరకు రిసార్టు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఇబ్రహీంపట్నం : సాగర్‌రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, ఫిబ్రవరి 2 : కార్పొరేట్ ప్రయోజనాల కోసమే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని సీపీఎం మండల కార్యదర్శి బుగ్గ రాములు అన్నారు. శనివారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకంగా నిరసిస్తూ.. సీపీఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై ఆదివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల పరిధిలోని పోల్కంపల్లి, దండుమైలారం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడేలా బడ్జెట్ ఉందని, సామా న్య ప్రజలకు లబ్ధి కల్పించేలా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ్, మండల నాయకులు నర్సింహ, పురుషోత్తం, వీరేశ్, స్వప్న, యాదగిరి, వంశీ, తరంగ్, చరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**మంచాలలో..**

**మంచాల :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణాకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ ఆదివారం మంచాలలో సీపీఎం ఆధ్వర్యంలో ఆ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ నుంచి ఇద్దరు మంత్రులు, 8మంది ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగినా వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దురదృష్టరమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాల్‌రాజ్, సంజీవ, సీహెచ్ యాదగిరి, దర్శన్, వెంకన్న, నీల యాదయ్య, రవి, శేఖర్, పుల్లయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**తుర్కయాంజాల్‌లో..**

**తుర్కయాంజాల్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాల కోసం ఉపయోగపడేలా ఉందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు, తుర్కయాంజాల్ మున్సిపల్ కార్యదర్శి కిషన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తుర్కయాంజాల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచాల : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

తుర్కయాంజాల్ : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

# అందరి సహకారంతోనే అభివృద్ధి

మాజీ కౌన్సిలర్లను సన్మానిస్తున్న కాలనీల ప్రతినిధులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 2: అందరి సహకారంతోనే వార్డుల అభివృద్ధి చేపట్టామని తాజా మాజీ కౌన్సిలర్లు సిద్దెంకి కృష్ణారెడ్డి, పసుల రాజేందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం పెద్దఅంబర్‌పేటలోని శిల్పి ఎన్‌క్లేవ్‌లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల సంక్షేమ సంఘాల సహకారంతోనే ప్రగతి పట్టాలు ఎక్కుతుందన్నారు. కార్యక్రమంలో శిల్పి ఎన్‌క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్మిడిక అల్వాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాలెం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవిందర్‌రెడ్డి, కాలనీల ప్రతినిధులు పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, చౌదరి రెడ్డి, మల్లారెడ్డి, శేకర్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

ఎమ్మార్పీఎస్ ఎతుబార్‌పల్లి గ్రామ కమిటీ సభ్యులు

మొయినాబాద్, ఫిబ్రవరి 2 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు 'వేల గొంతులు – లక్ష డప్పులు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కనగల్ల సునీల్‌కుమార్, ఉసెన్నగారి సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేశారు. ఆదివారం మండల పరిధిలోని నక్కలపల్లి, ఎతుబార్‌పల్లి గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేశారు. నక్కలపల్లిలో అధ్యక్షుడిగా గోపాల్‌కృష్ణ, ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, కార్యదర్శులుగా ప్రభాకర్, రవి, యాదయ్య, ప్రచార కార్యదర్శిగా నితీశ్, కోశాధికారిగా సాయికుమార్, సలహాదారులుగా రమేశ్, చెన్నయ్య, విక్రమ్, వినయ్, విజయ్, మహేందర్, శ్రీధర్, కుమార్, శంకరయ్య, మిట్టు, సంపత్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఎతుబార్‌పల్లిలో అధ్యక్షుడిగా అరుణ్, ఉపాధ్యక్షుడిగా రాజు, అధికార ప్రతినిధిగా జగదీశ్, ప్రధాన కార్యదర్శిగా రాకేశ్, సంయుక్త కార్యదర్శిగా అనూక్, ప్రచార కార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా అనిల్, సలహాదారులుగా గోపాల్, సునిగంటి శ్రీధర్, కప్పేరి ప్రభాకర్, మల్లని రాజు, మల్లని దాసులను ఎన్నుకున్నారు.

# ఇద్దరు మంత్రులున్నా.. చిల్లిగవ్వ తేలేదు

మొయినాబాద్, ఫిబ్రవరి 3: తెలంగాణకు చెందిన వారు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్‌లో రాష్ట్రానికి చిల్లి గవ్వ తీసుకురాలేదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీశ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం ఆయన అజీజ్‌నగర్‌లో మండల అధ్యక్షుడు మాణెయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇద్దరు మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఏమి మేలు జరగలేదన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. ఎంపీగా గెలిపిస్తే రాష్ట్రానికి అధిక నిధులు తీసుకొస్తానని, అభివృద్ధి చేస్తానని హామీలిచ్చి.. ఓట్లు వేయించుకుని ఆయన ఎన్ని నిధులు తెచ్చారని, ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌రెడ్డి, సత్యనారాయణ, రవీందర్‌రెడ్డి, భాస్కర్, వీరభద్రస్వామి, వెంకట్‌రెడ్డి, కేబుల్ రాజు, రాజేందర్‌యాదవ్, అమర్‌నాథ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నర్సింగ్ రావు, నిరంజన్‌గౌడ్ పాల్గొన్నారు.

# భూ బాధితులకు న్యాయం చేయాలి

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 2 : గిరిజన భూ బాధితులకు న్యాయం చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అధికారులకు సూచించారు. శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ తండా, వెలిమల తండాలో పలు రియల్ ఎస్టేట్ కంపెనీలు లంబాడ, గిరిజనులకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖల భూములు ఆక్రమించుకోవడంతో గిరిజనులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి 23వ రోజుకు చేరుకున్నది. ఆదివారం ఈ దీక్షకు ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. అనంతరం ఆక్రమణకు గురైన భూములను ఎమ్మెల్యే యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల భూములు వారికి కేటాయించేలా న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. దీక్షలో రాంరెడ్డి, నవాజ్, నహీంఖాన్, అశోక్, ప్రశాంత్, నవీన్ రెడ్డి, రవి, శంకర్, బాబు, బాలు, శంకరమ్మ, రెడ్యా లక్ష్మణ్, గోపాల్, చందర్, మోహన్, లక్ష్మణ్, గోమా, బాల్‌రాజు, సుధాకర్, నర్సింహాచారి, మల్లేశ్, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్రివాగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులపై రాజకీయం తగదు

మాట్లాడుతున్న సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య

ఆమనగల్లు, ఫిబ్రవరి 2 : గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులపై రాజకీయం చేయడం తగదని సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కోనాపూర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు సీఐటీయూ సంఘంలో పని చేస్తున్నారనే నెపంతో.. స్థానిక కాంగ్రెస్ నేతలు వారిపై కక్ష పెంచుకున్నారని తెలిపారు. సీఐటీయూ సంఘంలో ఉన్న పంచాయతీ కార్మికులు మాకొద్దని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకాధికారితోపాటు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రాలు ఇవ్వడం భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో సంఘం మండల కోశాధికారి లక్ష్మయ్య, కార్మికులు జంగయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియంలో సౌకర్యాలు కల్పించాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 2: క్రీడాకారులకు ఉపయోగపడాల్సిన కాటేదాన్ ఇండోర్ స్టేడియంలో సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారిందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు జాజాల రుద్రకుమార్ అన్నారు. మండల నాయకుడు భాస్కర్ అధ్యక్షతన కాటేదాన్‌లో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు ఆడుకునేందుకు ఉపయోగకరంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు కురుమయ్య, గట్టయ్య, నర్సింహ, లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హై టెన్షన్ వైర్లను తొలగించాలి

కందుకూరు, ఫిబ్రవరి 2: ప్రమాదకరంగా ఉన్న హై టెన్షన్ వైర్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీశైలం, జాతీయ రహదారి కొత్తూరు వాగు వద్ద ఉన్న ఈ వైర్ల సమస్యను మూడేండ్లుగా అధికారులకు విన్నవిస్తున్నా స్పందన లేదని నియోజకవర్గ వినియోగదారుల ఫోరం ఇన్‌చార్జి తాళ్ల అంజయ్య తెలిపారు. వైర్ల కింద టీ స్టాల్, వ్యాపార సముదాయాలున్నాయన్నారు. సమస్యను లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వివరించారు. విద్యుత్ అధికారులు స్పందించి వైర్లను పైకి ఎత్తాలని కోరుతున్నారు.